శ్రీః

జాతిభేదసప్తతాళసహిత

శతరాగరత్నమాలికా

ఈ సంగీతగ్రంథము

శ్రీమాన్ తిరుమల నల్యాన్ చక్రవర్తి వేంకట నారాయణాచార్యులు గారిచే

రచియింపబడి

అణ్ణామలై విశ్వవిద్యాలయమునందు కర్ణాటక సంగీత ప్రధానాచార్యులువారగు

శ్రీమాన్ విద్వాన్ టైగర్ కె. వరదాచారి గారిచే

పరిశోధితమై

వినుకొండ తాలూకా గ్రామోద్యోగ సంఘము, తదితర ధార్మికుల ధన సహాయమున

మొదటి కూర్పు: 1000 ప్రతులు

ముద్రింపఁబడియె.

గుంటూరు

25-11-1941

వెల రు. 4.

☞ ఈ గ్రంథము వలయువారు ఈ క్రింది అడ్రసుకు వ్రాసిన బడయగలరు.

వీ ణా చా ర్య

శ్రీమాన్ తి. న. చ. వేంకట నారాయణాచార్యులుగారు

'శ్రీనివాసనిలయం'

బ్రాడీపేట, గుంటూరు.

ఈ గ్రంథ ముద్రణకై ధన సహాయ మొనర్చిన ధార్మికుల పట్టిక

				రూ.	అ.	పై.
1	వినుకొండతాలూకా గ్రామోద్యోగ సంఘము			362	0	0
2	వినుకొండ గ్రామ ఆర్యవైశ్యసంఘము			120	0	0
3	శ్రీ. ఉ. వే. శ్రీమదదద్దజ్కి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీనృసింహ కుమార తిరువేజ్కట తాత దేశికాచార్యులయ్యవార్లంగారు, వంగోలు తాలూకా		తక్కెళ్ళపాడు అగ్రహారము	75	0	0
4	శ్రీ. ఉ. వే. శ్రీ మదదద్దజ్కి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీనృసింహ కుమార శింగరాచార్యులయ్యవార్లంగారు,		తిరువళ్లిక్కేణి, మద్రాసు	50	0	0
5	శ్రీ. కొండ్రముట్ల వేంకట హనుమయ్యగారు ఫారెస్టు పంచాయతీ	ప్రెసిడెంటు	ఊడుచర్ల	25	0	0
6	శ్రీ. పాలడుగు వెంకటప్పయ్యగారు	,,	ముప్పాళ్ళ	25	0	0
7	శ్రీ. చల్లా త్రిపురయ్యగారు	,,	అందుగులపాడు } కొత్తపాలెం }	25	0	0
8	శ్రీ. దేవినేని మూర్తెయ్యగారు	,,	మూర్తిజాపురం	25	0	0
9	శ్రీ. చింతగుంట రాఘవయ్యగారు	,,	జాలలపాలెం	25	0	0
10	శ్రీ. గంగవరపు గోవిందయ్యగారు	,,	పమిడిపాడు	25	0	0
11	శ్రీ. ముండ్రు రామయ్యగారు	,,	కొండ్రముట్ల	25	0	0
12	శ్రీ. అరిగెల రాఘవయ్యగారు	,,	రాముడుపాలెం	25	0	0
13	వినుకొండ ఉద్యోగ సంఘము	...		20	8	0
14	శ్రీ. కట్టె కోటయ్యగారు	బెంచిమేజస్ట్రేటు	రాముడుపాలెం	10	0	0
15	శ్రీ. చుండూరి వీరయ్య చౌదరిగారు	పంచా॥ బోర్డుప్రెసిడెంటు	కారుమంచి	10	0	0
16	శ్రీమాన్ తిరుమల బుక్కపట్నం నరసింహాచార్యులుగారు శీనియర్ జాయంటు ప్రొప్రయిటరు		చిత్రాపురం	5	0	0
17	శ్రీ. బేతా అచ్చిరెడ్డిగారు	... ...	రావులాపురం	5	0	0
18	శ్రీ. అగ్నిగుండాల తిరుమలరాయుడుగారు	...	అగ్నిగుండాల	5	0	0
19	శ్రీ. గోపాలుని రామలింగయ్యగారు	డిస్ట్రిక్టుబోర్డు మెంబరు	ముప్పాళ్ళ	5	0	0
20	శ్రీ. అనఘా కోటేశ్వరరావుగారు	ప్రెసిడెంటు పంచాయితీబోర్డు	తలార్లపల్లి	5	0	0
21	జనాబ్ చెరుకుంపాలెం మహమ్మద్ ఖాన్ గారు	బెంచిమేజస్ట్రేటు	వినుకొండ	1	8	0
22	శ్రీ. నక్కా వెంకిరెడ్డిగారు	,,	చాట్రగడ్డపాడు	1	0	0

ఓం

శ్రీచక్రాధి రాజాయనమః

విజ్ఞాపన



సృష్టిస్థితిలయ కర్తలగు త్రిమూర్తుల మొదలుకొని చతుష్పాజ్జన్తు పర్యంతము మైమఱపించి ఆనందతరంగముల నుయ్యెల లూఁగించు సంగీత మహాత్మ్యము వర్ణింప నేరితరము. వేయేల, అచేతనంబులగు పాషాణంబుల సైతము కరగించు శక్తి సంగీతమునకు వెలయుచుండ సచేతనంబుల విషయము వేరుగాఁ జెప్పనేల. ఇవ్విషయమునే పెద్దనార్యుడు వచించి యున్నాడు. "రహిఁబుట్ట జంత్ర గాత్రముల రాల్గరగించు విమల గాంధర్వంబు విద్యమాకు" అని.

మరియు సంగీత రత్నాకరమున సంగీత మాహాత్మ్యము ఇటుల వర్ణింపబడి యున్నది.

శ్లో॥ గీతేనప్రీయతే, దేవః, సర్వజ్ఞః పార్వతీపతిః
గోపీపతి రనన్తోఽపి వంశాధ్వని వశంగతః॥
సామగీతిరతో బ్రహ్మా వీణాసక్తా, సరస్వతీ
కిమన్యేయక్ష గంధర్వదేవదానవ మానవాః॥
అజ్ఞాతవిషయాస్వాదో బాలః పర్యఙ్కికాగతః
రుదన్గీతామృతంపీత్వా హర్షోత్కర్షం ప్రపద్యతే॥
వనేచరస్తృణాహారశ్చిత్రం మృగశిశుః పశుః
లుబ్ధో లుబ్ధక సంగీతే గీతేత్యజతి జీవితం॥
తస్యగీతస్యమాహాత్మ్యం కేప్రశంసితుమీశతే
ధర్మార్థకామమోక్షాణామిదమేవైకసాధనం॥

తా॥ సర్వజ్ఞుండగు పార్వతీపతి సంగీతముచే ప్రీతినొందుచున్నాడు. గోపికారమణుడగు శ్రీ కృష్ణుండు వేణుగానలోలుడయ్యెను, బ్రహ్మ సామగానమునందు సరస్వతి వీణాగానమునందు ఆసక్తులైరి. తుదకు యక్షగంధర్వ దేవ, రాక్షస మానవులు సైతము సంగీతరసాస్వాదమత్తు లగుచున్నారు. తొట్టిలోపరుండి యేడ్చు, ఏమియు నెఱుగని బాలుడు గానామృతపానముఁ జేసి ఏడ్పుమాని సంతోషమును పొందుచున్నాడు. కసవుతిని కాఱడవులఁ దిరుగు మెకము సైతము బోయని సంగీతమునందు పేరాసగొని ప్రాణముల విడచుచున్నది. ఇట్టి సంగీత మాహాత్మ్యమును వర్ణింప నేరికి సాధ్యమగును.

ధర్మార్థకామ మోక్షరూపమగు చతుర్విధ పురుషార్థముల సాధించుటకిది యొక్కటియే ముఖ్యమగు యుపాయము.

సంగీతమునకు మోక్షప్రాప్త్యుపాయత్వము, "మోక్షసాధనత్వము" అను గ్రంథమున యిట్లు ప్రతిపాదింపబడి యున్నది.

"శ్లో॥ వీణావాదనతత్వజ్ఞః శ్రుతిజాతివిశారదః
తాళజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం నియచ్ఛతి॥" అని.

తా॥ వీణను వాయించుటయందు శృతిజాతి తాళముల యందు యథార్థ జ్ఞానము గలవాడు ప్రయాసలేకయే మోక్షమును పొందు చున్నాడు.

మోక్షసామ్రాజ్యమును జూరగొనుటకు భక్తిముఖ్యసాధనము. అట్టి భక్తివలనఁ గలుగు నదియు, దాని కనుగుణముగ నుండునదియే సంగీతము.

సర్వ మంత్రంబులకు మూలాధారంబును పరమాత్మ స్వరూపంబునగు ప్రణవమునుండి వెలసిన సప్త స్వర భేదములచే నేర్పడిన బహువిధరాగములతో భగవంతుని అనన్త కల్యాణ గుణముల భక్తి రక్తి లయలతో పాడి పరమాత్మును భజించుట యోగములలో నుత్తమ యోగమని పెద్దలు నుడివిరి.

మరియును ఈశ్వర శరీరమే నాదమనియు, అట్టి నాదోపాసనయే పరమ పురుషోపాసనమనియు, భక్తిమార్గమునందుండి నాదోపాసనఁ జేయువాడును ఒక బ్రహ్మనిష్ఠుడనియు, సద్భక్తియు సంగీత జ్ఞానము లేనివారికి మోక్షమే లేదనియు, శ్రీమత్ త్యాగరాజు మొదలుగాగల మహానుభావుల నుడువుల వలనఁ దెలియుచునే యున్నది గదా!

కావున భగవద్భక్తి ముక్తులకు హేతువగు సంగీతము అభివృద్ధికి తేదగినకళ.

మద్గురు కటాక్షముచే గల్గిన అట్టి గానకళా విశేషముచే ఈ కలియుగ దైవమగు శ్రీ శేషాచల వాసుడగు శ్రీనివాసుని పొగడి అనుగ్రహము సంపాదించవలయునను యుత్సాహముచే 1939 సం॥ జూలై 1వ తేదినాటికి కల్యాణి రాగములో "శ్రీ హృదయ నివాసా" అను కీర్తనమును స్వరసాహిత్యములతో వ్రాసితిని. తరువాత యింకనుకొన్ని రాగములలో వ్రాయవలయునని యుత్సాహము గల్గి, 30 రాగములలో కీర్తనలు వ్రాయగా శ్రీనివాసుడు యోగి వేషమున స్వప్నములో దర్శనమొసంగి "విజయీభవ" అని దీవించి అంతర్హితుడయ్యెను.

ఆమరుసటి దినమున నే॥ కం॥ "పలికెడిది భాగవతమట పలికించెడివాడు రామభద్రుండట, నే బలికిన భవహర మగునట బలికెద వేరొండుగాథ బలుకగ నేలా" అని బమ్మెర పోతనామాత్యుడు చెప్పినటుల. నీవే నాచే పలికించి కృతార్థునిచేయవలయునని సింహేంద్ర మధ్యమ రాగములో "శతరాగ రత్నమాలికచే రంజిల్లజేతురా శ్రీశ జాతిభేద సప్తతాళ సహిత" అను కీర్తనచే పొగడి ప్రారంభించి నారాయణ ముద్రతో సూళాది 35 తాళములలోను ఖండ చాపు మిశ్ర చాపు తాళములలో

నున్న శతరాగములలో 100 కీర్తనలు స్వరసాహిత్య తాళాంగములతో విశదముగా 1940 సం: ఆగష్టు 6వ తేదీకి పూర్తిజేసి గ్రంథముకు "జాతి భేద సప్త తాళ సహిత శతరాగరత్న మాలికా" యను పేరిడి నాయిష్ట దైవమగు శ్రీనివాసునకు కృతిసమర్పణ మొనర్చితిని.

తదుపరి శ్రీమదిత్యాది శ్రీమాన్ విద్వాన్ ఐ్యెంగర్ వరదాచార్యుల వారికి కీర్తనల వినిపించగా వయోవృద్ధులయ్యును చాల వోపికతో ఈ పెద్ద గ్రంథమును పరిష్కరించి అమూల్యాభిప్రాయము నొసంగిరి. వారికి అనేక సాష్టాంగ నమస్కారము లర్పించు చున్నాను.

బ్ర. శ్రీ. వే. గాయకరత్న పిరాట్ల శంకరశాస్త్రిగారు ఈ గుంటూరు నగరము నకు విచ్చేసి యుండగా శ్రీ వారికి కీర్తనల వినిపించితిని. శ్రీ శాస్త్రిగారు చా సించి ఈ గ్రంథమునకు పీఠికనువ్రాసిరి. వారికి కృతజ్ఞతా పూర్వక వందనము లర్పించు చున్నాడను.

ఈ గ్రంథమునకు అమూల్యాభిప్రాయముల నొసంగిన పండితవరేణ్యుల కెంతయూ కృతజ్ఞుడను.


శ్రీ తహశీల్దారు గారగు మ. రా. శ్రీ. పి. వి. రంగారావు పంతులుగారు నాయందు పుత్రవాత్సల్యముంచి నేను గుంటూరు ప్రవేశించినది మొదలు అనేక విధ ముల సహాయము చేయుచు పోషించుచు ఈ గ్రంథరచనా సంకల్పమునకు ప్రోత్స హించుచు ప్రత్యక్ష దైవమైకాపాడిరి. వారిని సదా నా హృదయమందు నిల్పి నమస్కార కుసుమములతో నర్చించు చుందును.

బాల్యము నందే ఈ సంగీత విద్యయందు నాకుత్సాహము కలుగజేసి పోషించి నాగురువుగారును జ్ఞాతియునగు. శ్రీ మదిత్యాది శ్రీమాన్ తి. న. చ. రాఘవా చార్యుల వారి కొప్పగించి గానవిద్యను నేర్పించి, సదా మచ్ఛ్రేయోభిలాషులగు వంగోలు తాలూకా తక్కెళ్ళపాడు అగ్రహారంకాపురస్థులును శ్రోత్రియందారులునగు శ్రీ. ఉ. వే. శ్రీ మదద్దంకి తిరుమల సమయోద్దండ కోలాహల లక్ష్మీనృసింహ కుమార తిరువేంకట తాత దేశికాచార్యులయ్యవార్లంగారికి సదా దాసుడను.

ఈ గ్రంథ ముద్రణమునకై ధనసహాయ మొనర్చిన వినుకొండ తాలూకా గ్రామోద్యోగ సంఘము, తదితర ధార్మికులకు నేనెంతయు కృతజ్ఞుడను.

యిదియే ప్రథమ కృతియైనందున జ్ఞాతాజ్ఞాత లోపము లుండిన యెడల విద్వాంసులగు వారు నాకు దెల్పిన నమస్కార పురస్సరముగా నందుకొని మరుసటి కూర్పులో సరిజేసుకొందును.

ఇట్లు,
విద్వజ్జన విధేయుడు,
తి. న. చ. వేంకట నారాయణాచార్యులు.



కృతి భర్త

శ్రీనివాసాయనమః

కృతి సమర్పణ

కం॥ శ్రీ[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] శైలుఁ[illegible]॥ 1

కం॥ [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]॥ 2

కం॥ [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]॥ 3

కం॥ [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]॥ 4

కం॥ [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]॥ 5

కం॥ [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]॥ 6

కం॥ [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]॥ 7

గీ॥ [illegible] ♦ [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]॥ 8

గీ॥ కృతివహూనుణిం జేబట్టి ♦ కృతిపతివయి
కృపఁ దలిర్చునాట్యులచే దు ♦ ఫల్గుణము నవచి
సుకృతిగ నొసర్చి ప్రోవుము ♦ సుకృతి వంద్య
శేషశైల కృతావాస ♦ శ్రీనివాస॥ 9

[illegible]
6–8–1940.

కృతికర్త,
తి. న. వ. వేంకట నారాయణాచార్యులు.

శ్రీ ర స్తు.

ప్రార్థన




కం॥ సిరికెవ్వ డీగవగుటను బు
ష్కరవిపుల విభూతి నరము ♦ గ్రాలఁ గనుఁగొనల్
గురియఁ గరుణామృతౌఘము
హరిమముఁ గావుత వృషాచ ♦ లాశ్రయుఁ డెలమిన్॥ 1

గీ॥ పద్మవనమిత్రుఁ డౌటఁ ♦ దాఁ బద్మనేత్రు
పాణిపద్మం బధిగమించి ♦ పద్మరాగ
దీప్తి బాహ్యాంతర తమంబుఁ ♦ ద్రవ్వఁ జేయు
రవియ కాఁ దోచు చక్రాధి ♦ రాజు నెంతు॥ 2

గీ॥ వకుళభూషణ సంయమి ♦ వర్యసౌమ్య
వరమునీంద్రాది మద్గురు ♦ ప్రవరులపద
సరసిజంబుల నాదలఁ ♦ జక్కఁదాల్చి
ప్రణుతు లొనరింతుఁ ♦ బ్రజ్ఞోప లబ్ధి మెఱయ॥ 3

గీ॥ ఎవనికృప నిప్పుడీకృతి ♦ నేనొనర్చి
శ్రీనివాస ప్రసాదంబుఁ ♦ జెందఁగంటి
నఖిలగాంధర్వ వేదర ♦ హస్యవేది
యతఁడె వాత్స్య రాఘవగురుఁ ♦ డతులయశుఁడు॥ 4

గీ॥ అమల గాంధర్వవేదాధి ♦ గమముఁ గాంచి
బ్రహ్మనాదాను సంధాన ♦ పరమ సుఖముఁ
జూరఁగొనినట్టి త్యాగరాట్సూరిముఖుల
సత్కవుల్లఁ బాళిమై ♦ బ్రస్తుతింతు॥ 5



గ్రంథకర్త

పీ ఠి క

శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తి వెంకటనారాయణాచార్యులుగారు నాకుఁ జిరకాలమునుండియుఁ బ్రియమిత్రులై యున్నారు. వీరు సంగీత సాహిత్యముల రెండింటి యందు మంచి నిపుణత్వము కలవారు. గుంటూరు మండలములో సుప్రసిద్ధ వీణాచార్యులై యుండి, అనేకులగు శిష్య కోటికి వీణను గరపుచు, సార్థక నామ ధేయులై యుండిరి, గనుక వీరు సర్వ విధముల "వీణాచార్య" అను బిరుదమునకుఁ దగియున్నారు. వీరు సంగీత విద్వాంసులై పారమార్థికముగఁ గూడఁ దమ కాలమును వినియోగ పరచి "జాతిభేద సప్తతాళసహిత శతరాగరత్నమాలికా" యను గ్రంథమును, స్వరరాగతాళభేదముల ననుసరించి "కలావేంకట నాయకః" అను నార్యోక్తి ప్రకారముగఁ దమ యిష్ట దేవత నుద్దేశించి రచించి భక్తి పురస్సరముగ నీమాలికను శ్రీ వేంకటేశ్వర స్వామివారికి. సమర్పించుకొని చరితార్థులయ్యిరి.

వీరు శ్రీ త్యాగరాజ స్వామియందు గల పరమ భక్తిని సూచించుచు బేగడ రాగములో "జ్ఞానముచే" అను కీర్తనను రచించిరి. అందు గానము నందుగల విశేషార్థమును సూచించియున్నారు. "విష్ణోర్గానంచ నృత్యంచనటనంచ విశేషత బ్రిహ్మన్ బ్రాహ్మణ జాతీనాం కర్తవ్యం హరికీర్తనమ్" మరియు "మద్భక్తా యత్ర గాయన్తి తత్రతిష్ఠామినారద" అను వాక్యాను సరణముగ హరికీర్తనము గావించి యున్నారు. గావున వీరు పరమ భక్తులనుటకు సందియము లేదు.

శ్రీ త్యాగరాజులవారియొక్క కీర్తన యగు రీతి గౌళలో "శతరాగ రత్న మాలికచే రంజిల్లు నటహరి" అను కీర్తనలోని యర్థమును గ్రహించియే వీరు నాట రాగములో "తామసమేలనయ్యా" అను కీర్తనలో గూడ "శతరాగరత్నమాలికచే రంజిల్లుదువని త్యాగరాజు పొగడిన" అని పొగడిన రీతిగ శ్రీహరిని స్తుతించియున్నారు. ఇదియునుం గాక నూరురాగములలో స్వరతాళములతో చక్కని కల్పనా విశేషము లతో సూళాది తాళములలో గూడ చాలా శ్రమపడి కీర్తనలను రచించియున్నారు. అందు కొన్ని కీర్తనలలో త్రిశ్రమిశ్రాది తాళజాతుల నైదింటిని సవిమర్శగ సంగతు లలో నిమిడించి చాల రంజనగ వ్రాసియున్నారు. మరియువీరు తమకుఁగల సంగీత సాహిత్యముల యందలి పాండిత్యమునకు గర్వపడక, గర్వనిరసనార్థమై యింక నుత్కృష్టమైన "శ్రీత్యాగరాజాది భక్తవరులు మంచిగానముతో నిన్ను పొగడిన రీతిగ" అను కీర్తనలో మంచి గాన విశేషము ప్రసాదించవలసినదిగా దైవప్రార్థన గావించి యున్నారు.

కొందరికి శ్రీ త్యాగరాజాది మహానీయులు గానము చేసిన కీర్తనలు జగజ్జేగీయ మానములుగ వెలుగుచుండగ మరల నీ కీర్తన లెందుకు గావలయునని యభిప్రాయము గలుగ వచ్చును, గాని ఆది కవియగు వాల్మీకిమహర్షి రామాయణ మహా కావ్యమును విరచించి యుండగ తిరుగ తాము రామ కథను కావ్యరూపమున రచియించు నవసరమును గూర్చి భోజమహారాజువంటి వారికి నిట్టి సందేహమే తోచి తమ "రామాయణ చంపు" కావ్యమునందు,

"వాల్మీకి గీతరఘుపుంగవ కీర్తిలేశైః
తృప్తిం కరోమి కథ మప్యధునాబుధానాం
గంగాజలైర్భువి భగీరథ యత్న లబ్ధైః
కిం తర్పణం నవిదధాతి జనః పితౄణాం॥

అను శ్లోకమును చెప్పియున్నారు. వాల్మీకి విరచితమగు రామాయణముండగ మరల తాము రామాయణ గ్రంథమును రచించినందులకు కారణ మీా విధముగ చెప్పియున్నారు. భగీరథుడు తన పితరులైన సగర పుత్రుల పవిత్రము చేయుటకై అనేక దివ్యవర్షము లీశ్వరుని గూర్చి తపంబొనర్చి గంగను భూలోకమునకు తీసికొని వచ్చెను. ఆ గంగ భగీరథుని పితృదేవతలకే గాకననేకులకుఁ గూడఁ దృప్తి కలుగజేసి నట్లుగనే పరమ పవిత్రమైన శ్రీరామ కథ యగుటచే తమ రామాయణ చంపూ కావ్యము గూడ తనకేగాక నితరుల కనేకులకుఁ గూడఁ దృప్తిగలుగఁ జేయగలదను యభిప్రాయము నీ శ్లోకమును రచించిరి. అటులనే పరమ భక్తాగ్రేసరులగు శ్రీ త్యాగ రాజాది మహానీయులు గానము చేసిన కీర్తనలు జగజ్జేగీయ మానముగ వెలుంగుచున్న ప్పటికిన్ని [illegible]చే భగవద్గుణానుభవముచేసి తృప్తిపరచుట కధికారము గలదని ఆచార్యులవారు భక్తి విశ్వాసములతో నీ మాలికను రచించియుండిరి. ఈ కీర్తనలు వారు స్వయముగ కొన్ని జన్యజనక రాగములలో విశేషములైన కల్పనా చమత్కృతుల తో శ్రీ త్యాగరాజాది మహానీయుల ననుసరించి లక్ష్యలక్షణ విరోధములు లేకుండ వ్రాసిరి.

ఇంతవరకుఁ బూర్వీకులగు వాగ్గేయ కారకుల వల్ల రచియింపబడిన కీర్తనలు 35 సూళాది తాళములలో నేకొన్ని తాళములలోనో యున్నట్లు కనబడును గాని సంపూర్ణముగ నన్ని తాళములలో గానరావు గనుక నీ 35 తాళములను గూడ నభ్యాసము గావించుటకు వీరి కీర్తనలు మిగుల నుపయోగ కరములైయుండగలవనుటకు సందేహము లేదు.

ప్రతి కీర్తనకుఁ బ్రారంభంబున నారాగమునకు గల ఆరోహణావరోహణ సంచారాది లక్షణములను గూడఁ బొందుపరచి యున్నారు. అభ్యాసకుల సౌకర్యము

కొఱకై యనేక లక్షణ గ్రంథముల నవలోకించి యా విశేషముల నన్నిటి నీగ్రంథమున సమకూర్చి యున్నారు. గనుక నీ గ్రంథమిప్పటి సర్వకళాశాలలలో సంగీత విద్యార్థులకుఁ బఠనీయగ్రంథముగ నియమింప బడుటకు సర్వ విధముల తగియున్నదని నాయభిప్రాయము.

"వాఙ్మాతు రుచ్యతే గేయం ధాతురిత్యభిధీయతే
వాచం గేయం చ కురుతే యస్సవాగ్గేయ కారకః"

అని చెప్పబడిన లక్షణాను సారముగ నూతనములైన ధాతు ప్రయోగముల సృష్టించి భావరాగాది విశేషములతో కృతులను రచించినందున వీరు వాగ్గేయకారకు లని చెప్పుట కెంతమాత్రము సందేహములేదు.

అచిరకాలములో నిట్టిదీక్ష వహించి కష్టసాధ్యమైన నీ తాళ విశేషములలో నూరు రాగములయందు కీర్తనలు రచించినట్టి యీ యాధునిక వాగ్గేయకారుని యుత్సాహము కార్యదీక్ష విద్యాప్రౌఢిమయు మిక్కిలి ప్రశంసనీయములైనవి.

ఇంక నిట్టి పరిశ్రమయే యొనర్చి మరికొన్ని లక్షణ గ్రంథములగూడ రచించి సంగీత లోకమునకు సమర్పించుటకు వీరియిష్ట దేవతయగు శ్రీనివాసుడు వీరికాయురారోగ్యైశ్వర్యముల నొసంగుగాక.

ఇట్లు విధేయుడు,

(సం) పిరాట్ల శంకరశాస్త్రి
సంగీత విద్వాన్, గాయకరత్న, మెంబరు మ్యూజిక్ బోర్డు ఆఫ్ స్టడీస్ ఆంధ్రయూనివర్సిటీ, మెంబరు, ఎక్స్పర్టు కమిటీ మద్రాసు మ్యూజిక్ ఎకాడమీ.

మకాం,
గుంటూరు,
14—12—40.

పండితాభిప్రాయములు

VIDWAN TIGER K. VARADACHARY,
CHIEF LECTURER, INDIAN MUSIC.
Annamalai University.

ANNAMALAINAGAR.
21-10-1940.

I have the pleasure to express my hearty appreciation in going through all the contents of the book viz., '**Jati Bheda Sapta Tala Sahita Sata Raga Ratnamalika**" compiled by Sriman T. N. Chakravarti Venkata Narayanacharyulu of Guntur.

I have known him in person for a long time. He is a Vainika of a very popular type not only in Andhra Desa but also in South. His genius in composing Telugu Keertanas and some of the Sanskrit ones also, in (35) Suladi Talas is highly noteworthy and his renderings of a flowing character are easy both for students and admirers.

The exhaustive scope of dealing the subject proves itself to be an immediate and important feature in the field of music. The arrangement of the details of the composition and the definition of Ragas enunciated are set up strictly according to the modern style of good brought-up.

In conclusion, I believe that this first venture by the author may wake up the modern needs of expectations of a different type of pieces in our Southern Indian Musical Custumes and will disclose sumptuously the spirit of creative aspect of Nija-bhakti towards Eternity.

(Sd.) K. Varadachary.

(True Copy)

విద్వాన్ టైగర్. కె. వరదాచారి.
కర్ణాటక సంగీత ప్రధానాచార్యులు,
అణ్ణామలై విశ్వవిద్యాలయము.

అణ్ణామలైనగరు,
21—10—1940.

శ్రీమాన్ టి. ఎన్. చక్రవర్తి వేంకట నారాయణాచార్య (గుంటూరు) సంకలితమగు 'జాతిభేదసప్తతాళ సహిత శతరాగరత్నమాలికా' నిబంధనమును సమగ్రముగ బరిశీలించి హృదయ పూర్వక ప్రశంసాభి నందన ముద్ఘాటించుచున్నాను.

వారునాకు ప్రత్యక్షముగ చిరకాల పరిచితులు. తెలుగు నాటనే గాక దాక్షిణాత్య సీమ యందునూ సర్వంజన ప్రచురవాదనులగు సమర్థవైణికులు ఆంధ్రమునందును, మరికొన్ని సంస్కృతమునందును [35] సూళాదితాళాదుల కనువగు కీర్తనల అభ్యాస కాభిమానులకు సుళువుగ జాలువారెడు శైలిని నిర్మించ నేర్చిన ప్రతిభ, విశేషము ప్రశంసాయోగ్యము.

శాస్త్ర విషయకమగు సమగ్ర గ్రంథన మిప్పట్టున సంగీత దర్శనమునకు విశిష్ట ప్రయోజనాలోకము, రచనా విశేష విధానము, రాగ సముద్దేశము—సంప్రదాయ విహితములుగా నవ్యరీతుల కనుకూలములుగ నిర్వహింపబడినవి.

దాక్షిణాత్య సంగీత కలానే పథ్యమునకు అభినవోన్మేష ప్రయోగ విధానావసరముల నుద్దీపించు, ఈ గ్రంథకారుని తొలిరచన, గీతానంద, నిజభక్తి భావ పారవశ్యమున కౌపచారిక దోహద విధాయిగా వర్ధిల్లుగాత!

(సం.) కె. వరదాచారి.

(ఇంగ్లీషు కనువాదము)

కాకినాడ,
22—12—1940.

వింజమూరి వరాహనరసింహాచార్యులు,
సంగీత విద్వాన్
శక్రటరీ, శ్రీ సరస్వతీ గానసభ,
ఎక్సపర్ట్ కమిటిమెంబరు, మ్యూజిక్ అకాడమీ
మద్రాసు

శ్రీమాన్ తిరుమల నల్యాన్ చక్రవర్తి వేంకట నారాయణాచార్యుల వారిచే విరచింపబడిన "జాతిభేద సప్తతాళ సహిత శతరాగరత్న మాలికా" అను గ్రంథము నందలి కీర్తనల శ్రీ దివాన్ బహదర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడు గారును, నేనును వారు గానము సేయుట విని కరము సంతసించితిమి. శ్రీ ఆచార్యుల వారు వైణికులుగ బెక్కు వత్సరములనుండి తెలిసి యుంటిమి. వీరి కీర్తనా రచనకు శ్రీ వేంకటేశ్వర భగవానుల ప్రేరిత మనునట్లు అయ్యవియే చాట గలుగుచున్నవి, ఈ గేయములు స్వకీయ సాత్విక రాగకళాపోషితములై భక్తివంతములై హృద్యములై యుంటచే జనాకర్షణ నొందగలవని యెంచనగును.

సంగీతమున దెనుగుగేయములు 14, 15, 16వ శతాబ్దముల నుండియు విరివిగా వెలువడియుంట తెలియగలము. 15వ శతాబ్దమునందలి తాళపాకం వారి సంకీర్తన రచన తదితర వాగ్గేయులకు యాదర్శికమైయుండెను. వీరి కీర్తనలు సౌలభ్య సౌశీల్యాదుల ప్రకటించు అర్చావ తారములో నొక్కరగు శ్రీ వేంకటేశ్వర పెరుమాళ్లపై జేయుబడినవి. రూపకాలప్తి ననుసరించుచు జక్కని రాగకళతో శ్రీయఃపతిని గీర్తించుట సంగీతముయొక్క పరమావధిగ నెంచిన మన పూర్వపు వాగ్గేయులు మాననీయులు. వీరి కీర్తనాదులందలి రాగకళాపోషిత విన్యాసమునకు ఇప్పటి మనము ఆనందించుటయేకాక ఆశ్చర్యము జెందుదుము. 17వ శతాబ్దము వరకుగల గేయములందలి రాగకళ తెనుఁగువారి స్వకీయతను—అనన్య సామాన్య ప్రతిభను

చాటుచుండెను. ఈ శతాబ్దమునకు సర్వాంగ శోభితమైన రాగకళాబాలిక 18వ శతాబ్దము నందు బుట్టిపెరిగి నవనవరుచిరాలంకార భూషిత యవ్వనమున దళుకొత్తు కన్యయై, సమస్త రాజాధిపుల ప్రేమపాత్రయై వారినిండోలగమున దాండవించుచు 19వ శతాబ్దమున క్రొమ్మించు తరుణియై త్యాగరాజాది మహాభక్తుల ననువదించు యభిసారికయై మాననీయముగ నుంట తెలియుదుము, ఇప్పుడీపె కంత పుష్టి కనువగు పోషణ—యాదరణ లేకున్నను యీపెను మన దృష్టియందు నిలుపుకొనియే యున్నారము.

కావుననే కొందఱు త్యాగరాజాది పూర్వపు వాగ్గేయుల రీతి రాగములతో కీర్తనలు విరచించి తమ మనోద్రేకము నాపుకొన ప్రయత్నించుచుండిరి. వీరిలో పట్నము సుబ్రహ్మణ్యయ్యరు, రామనాథపురం శ్రీనివాసయ్యంగారు మున్నగువారు ముఖ్యులు. ఇక సజీవులగు వారిలో బ్రహ్మశ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారు, హరి నాగభూషణముగారు, వాసుదేవాచార్యులుగారు, ముత్యయ్య భాగవతులు మొదలగువారు చక్కని రాగశయ్యతో కీర్తనలు గానముచేసి సంగీత వాఙ్మయమునకు దోడగుచున్నారు.

శ్రీమాన్ ఆచార్యులువారును ఇంపగు రాగశయ్య నిమిడ్చి నైసర్గిక సాత్విక భావమున గేయములు శ్రీ వేంకటేశ్వరుని గూర్చి పాడి తమ మనస్సును సుస్థిరము గావించుకొనినారు. వీరి కీర్తనలందలి రాగవిన్యాస పూర్వక స్వర మూర్ఛనలు వీరి వీణావాదన తత్వజ్ఞతను అందందు చాటుచుండును. త్రిశ్రాదిజాతిభేదము ననుసరించు స్వరతానములతోగల రాగపోకడలు కొన్ని కీర్తనలందు సానదీర్చినమణులవలె ప్రకాశించుచు, నేర్పును చాటును. మనకు వెంటనే స్ఫురించునట్టియు విలీనులుగజేయు నట్టియు రాగ పోకడలు ఈ కీర్తనలందు పదేపదే అనుభవింతుము. రాగరసమందుచే వెంటనే చవిచూడగలుగుదుము, మరియొక సంగతి—సూళాది తాళము లన్నిట కీర్తనలు మన పూర్వపు వాగ్గేయుల విరచితము లందంతగ కానము. అందుచే శ్రీ ఆచార్యులువారు మిశ్రసంకీర్ణాది జాతిభేదములు చొప్పున గల తాళములందును కీర్తనలు పాడి ఆ యా తాళములం దుత్సాహులగు సంగీత విద్యార్థులకు—సంగీత ప్రియులకు—కరము తోడగుచున్నారు.

కీర్తనలందలి పదములు పెద్ద పెద్ద సమాసములతోను, క్లిష్టాన్వయము చొప్పునను గాక చిన్నమాటలుగనే—తమభక్తిని వెల్లడించు నప్పుడు మానవుడు ఉచ్చరించు విధమునసే—యుంట ముదావహము. వీరి కీర్తనలు అచిరకాలముననే జన బాహుళ్యత నొందగలవని యెంచుచు నందులకు శ్రీ భగవానుల కటాక్షము నపేక్షించుచుదును.

ఇట్లు,

(సం.) వింజమూరి వరాహ నరసింహాచార్యులు.

(3)
వింజమూరి వరదరాజఅయ్యంగార్
డి. మస్., గానవిద్యా విశారద

మకాం మద్రాసు,
6—8—41

శ్రీమాన్. తి. న. చ. వేంకటనారాయణాచార్యులవారు రచించిన "జాతిభేద సప్తతాళ సహిత శతరాగరత్నమాలికా" అను గ్రంథమునామూలాగ్రముగ బరిశీలించితిని. అందలి కీర్తనలు భక్తిరస ప్రధానములై లక్ష్యలక్షణయుక్తములై మనోరంజకములగుచున్నవి. ఆధునికాంధ్ర గాయకులలో యిన్ని గేయకల్పనలను గ్రంథరూపమున సంగీత ప్రపంచమునకు సమర్పించినవారు మఱెవ్వరును లేనట్లు గనఁబడుచున్నది. సూళాది తాళములయందలి కీర్తనలు సంగీత విద్యాభ్యాసకుల కత్యంతోపయోగములు. ఈ కీర్తనలను ప్రచారముఁ జేయుట ఆంధ్రభాషాభిమానులైన గాయకుల కర్తవ్యమని నా మనవి.

కృతిభర్తయగు శ్రీనివాసుడు శ్రీ అచార్యులవారి నాశీర్వదించుగాక!

(సం) వింజమూరి వరదరాజ అయ్యంగార్.

* * *

(4)
శ్రీమదద్దంకి తిరుమల సమయోద్దండ కోలాహల
లక్ష్మీనృసింహ కుమార తిరువేఙ్కట తాత
దేశికాచార్యులయ్యవార్లంగారు.

తక్కెళ్ళపాడు అగ్రహారం,
దక్షిణపువంటు,
22—11—41.

శ్రీనివాసాయనమః

శ్లో॥ హేతుర్జగద్వ్యవహృతేః - విరాజయన్తీ స్వయోగతో వీణామ్
జయతి వ్యాపనశీలా - శబ్దాత్మ బ్రహ్మశక్తిస్సా॥ 1

శ్లో॥ పురుషార్థసార్థసిద్ధ్యై - సిసేవయిషురపివిరించహరిగిరిశాన్।
నాదముపాసీతసుధీః - యదిమేగదితాస్తదాత్మానః॥ 2

ప్రథమ శ్లోకముచే జగద్వ్యవహారకారణంబును స్వయోగంబుచే వీణను వెలయింపుచు సర్వవ్యాపికయై శబ్దస్వరూప బ్రహ్మశక్తియైన సరస్వతియే నాదంబని నాదముయొక్క సర్వోత్కృష్టత్వమును వెలిపుచ్చి పురుషార్థ చతుష్టయాపేక్షియగు పురుషున కుపాస్యంబు సర్వదేవమయంబగు నాదబ్రహ్మంబను విషయము ద్వితీయశ్లోకముచే ప్రతిపాదింపబడుచున్నది.

శ్లో॥ శంభుర్దండోఽగాకీతంతుర్యస్యా రమాపతిః కకుభః॥
మా పత్రికా విరించస్తుంబం వాగీశ్వరీనాభిః॥
అహిపోదోరక ఇందుర్జీవోర్క స్సారికాశ్చ సావీణా।
ఆపిహరతి దృష్టమాత్రా - దేవమయత్వాన్మహాపాపం॥

సర్వదేవమయుఁడగుటచేఁ బ్రాయశ్చిత్తాద్యనాశ్యంబులగు మహాపాపంబులఁ గూడ దర్శనమాత్రముచే హరింపఁజాలిన కీర్తిగల యట్టినాద బ్రహ్మోపాసనా ప్రథమ సాధనంబని యీ శ్లోకంబులు వెల్లడింపుటచే నాదబ్రహ్మోపాసనా పరులలోఁ బారమ్యము వైణికులకే యనుట యొక యతిశయోక్తిగాదు.

తాదృశ వైణికగాన రసోద్వేల ప్రవాహ పూరిత శత్సధర్మ మనీషి మానస సరోవరాశ్రయ వేంకటేశ పరమ హంసంబు భక్తహంసంబులఁగూడి యెల్లెడల విహరింప తద్దివ్యమంగళ విగ్రహ గుణవిశుద్ధ ప్రభలచే అసూయాంధకారచ్ఛటలడంగ సహృదయ హృదయ కువలయోల్లాసిత నాచంద్రార్కం బీకృతి యలరారుచుండుఁగాత యనియు, స్వరరాగతాళప్రముఖ విషయములఁ గురించి అనుభూతి రసికులగు సంగీత విద్వాంసులే స్వాశయములఁ బ్రకటించి రసాస్వాదనమాత్రాసక్తులగు మాబోంట్లకు సాయమొసఁగ్చిరి.

ఈ కృతి కర్తయగు, శ్రీ తి. న. చ. వేఙ్కటనారాయణాచార్యులవారికి సారస్వత సంపత్సంతత్యభివృద్ధుల నొసఁగి ఏతత్కృతిస్వీకర్తయగు శ్రీనివాసుడు సంరక్షించుగాత.

ఇట్లు
విద్వజ్జన విధేయుడు,

(సం) శ్రీ. అ తి. తిరువేఙ్కట తాత దేశికాచార్యులు.

* * *

(5)

సంగీతసాహిత్య కవితాధురీణ, బహుభాషాకోవిద, హరికథాపితామహ, సువర్ణగండపెండేరధర ఇత్యాది అనేక బిరుదాంకితులును, విజయనగరం మహారాజా గానకళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, బ్ర. శ్రీ. వే. ఆదిభొట్ల నారాయణదాసుగారు

విజయనగరం,
1—12—41.

కం॥ వినిపించెదాటు వీనులఁ
గనుపించెదు పాటఁ గన్నుఁ ♦ గవకింపుగ న
చ్చున నొడిచినట్లు కదునే
ర్చిన చదువరి నీవు పాత్ర ♦ వే లయ కాఁడా॥

బంతి॥ ఓ వేంకటనరాయ ♦ ణాచార్యతిఁగ
మీ పెదవారిలో ♦ మేవడికాఁడు
గ్రాసిన పాటలు ♦ నాసిగానరని
పేరుపెంపులనల్ప ♦ వే పెదమాట్ల॥

(సం) ఆదిభొట్ల నారాయణదాసు.

(6)

T. V. SUBBARAO, B. A., B. L.,
Advocate.

185, High Road,
ROYAPETTAH, MADRAS
1st December, 1941.

To

Sri T. N. C. Venkata Narayanacharyulu,
Guntur.

Dear Sir,

I thank you for your book, *"Sataragaratnamalika"* which I read with much interest. I must congratulate you upon your enterprise, industry and crafts-manship. To compose pieces in Tala varieties other than those in common use is a bold venture. I wish you all success.

Yours Sincerely,
(Sd) **T. V. Subba Rao.**

* * *

(7)

UNIVERSITY OF MADRAS

Department of Indian Music.

Triplicane P. O. MADRAS.
3rd Dec. 1941.

Dear Mr. Venkata Narayanacharyulu,
Thank you very much for your book. *

* *

I see that you have composed songs in many difficult Talas and I wish to congratulate you on the same.

(Sd) P. Sambamoorthy,
Head of the Department of Indian Music.

(8)

Gandharva Vidya Bhushana, Ganakala Visarada

D. VENKATASWAMY NAIDU,

Professor of Music (Violin), and Principal,
MAHARAJA'S MUSIC COLLEGE, VIZIANAGARAM.

Member, Board of Studies in Indian Music,
MADRAS UNIVERSITY.

Member, Board of Studies in Music,
ANDHRA UNIVERSITY.

Member, Expert Committee
THE MUSIC ACADEMY, MADRAS.

Etc. *Etc.*

Vizianagaram,
3rd Dec. 1941.

శ్రీమాన్ తిరుమల నల్యాన్ చక్రవర్తి వేంకటనారాయణాచార్యులుగారు రచించిన "జాతిభేద సప్తతాళసహిత శతరాగరత్నమాలికా" యనుపుస్తకముఁ జూచితిని. అందలి కీర్తనలు శ్రీ యాచార్యులవారు కడునేర్పుగ రచించిరి. సంకీర్ణజాతి తాళములుగల కీర్తనల నింతవరకు మనము వినుటరుదు. శ్రీ యాచార్యులవారు రచించిన కీర్తనలలో సంకీర్ణజాతిగల తాళములు కనబడుచున్నవి. స్వంతముగ ధాతు మాతువులు కీర్తన రూపముగ రచించి తెలుగులో గ్రంథరూపముగ నచ్చువేయించిన వారిలో శ్రీ యాచార్యులవారే మొదటి వారని నేననుకొనుచున్నాను. వీరు రచించిన యీ గ్రంథమునకు ప్రతివారును తగు ప్రోత్సాహమిచ్చెదరని నమ్ముచున్నాను.

(సం) ద్వారం వెంకటస్వామి.

* * *

(9)

శ్రీరామజయం.

సంగీతరత్నాకర
అరియకూడి రామానుజయ్యంగారు.

కారకుడి,
4—12—41.

శ్రీమాన్. వీణాచార్య, తి. న. చ. వేంకటనారాయణాచార్యులవారికి అరియకూడి రామానుజయ్యంగారు........................... తాము అధిక ప్రేమతో నాకు పంపిన "శతరాగరత్నమాలికా" యను గ్రంథమును చూచి అధికానందముఁజెందినదే గాక ప్రతిసంగీత రసికుడున్ను చదువకోరుదునని నమ్మెదను. మీరు యింత శ్రద్ధతో కష్టపడి యీ పుస్తకమును వ్రాసినందుకు మిగుల సుప్రాంగెదను.

ఇట్లు,
* * *

(Sd) **Ariakudi Ramanujaingar.**

ఓమ్.

శ్రీరామజయం

(10)

గాయక సార్వభౌమ,

పారుపల్లి రామకృష్ణయ్య పంతులు

బి. టి. యు. (భారతీతీర్థోపాధ్యాయ)

సంగీత విద్వాన్

ఎక్స్పర్టు కమిటీ మెంబరు

మ్యూజిక్ ఎకాడిమీ మద్రాసు,

గవర్నింగ్ బాడీ మెంబరు.

శ్రీ త్యాగబ్రహ్మ మహోత్సవ సభ

తిరువైయ్యారు.

గాంధీనగరం, బెజవాడ.

10—12—41

గుంటూరు పట్టణ వాస్తవ్యులయిన శ్రీమాన్. తిరుమల. నల్లాన్ చక్రవర్తి వేంకటనారాయణాచార్యులుగారు ఆంధ్రగాయక లోకమున సుప్రసిద్ధ వైణిక శిఖామణియై పేరెన్నికగాంచి యుండుటయే గాక ననేకముగ శిష్యులకు విద్యగరపు యుద్యమమున నాచార్యస్థానమవలంబించియుండుటం జేసి "వైణికాచార్య" యనుసార్థక బిరుదాహ్వయులై యొప్పుచున్నారు.

వీరిచే రచియింపఁబడిన "జాతిభేద సప్తతాళ సహిత శతరాగరత్నమాలికా" యను గ్రంథము నందలియా కీర్తనముల యొక్క రాగతాళాదులయెడ లక్షణ యుక్తమగు స్వర రచనా పద్ధతిగల వర్ణమెట్లుల తోడను దశప్రాణానుసరణమైన తాళాంగక్రియాది విభజనలుగల మాత్రాకాల వివేచనా పద్ధతులతోడను సర్వులకును కరతలామలక మగునటుల విపులీకరింపఁబడుటయేగాక భగవద్భక్తి రస పరిపూరిత భావార్థ సహితములగు మాతువులును తదనుగుణ్యములగు ధాతువులును గలిగి యిహపర సాధనమై, స్వరసాహిత్యముల రెంటియందును వీరికిగల రచనా ప్రావీణ్యత వీరి "వాగ్గేయకార" త్వమును వేనోళ్ల జాటుచున్నయది.

ఇదివరకెవరివలనను అవలంబింపఁబడని పద్ధతులతో ముప్పదియైదు తాళములయందును కీర్తనల రచియించి వీరొక నూతన మార్గావలంబనకు మార్గదర్శకులైరని చెప్పక తప్పదు.

ఇక్కాలమున నితరదేశీయులనేకముగ తమదేశభాషలయందే సంగీతౌన్నత్యమును జాటుగల గేయరచనల నభివృద్ధి గావించుకొను యుద్యమమున దశసహస్రాధిక పారితోషికంబులచే వాగ్గేయకారుల నన్వేషించు కొనుచుండ నయాచితముగ తమ స్వభాషయగు ఆంధ్రమున నిట్టి యపూర్వ శతరాగరత్నమాలికను రచించి భారతీ సతీమతల్లి నలంకరింపఁజేసిన శ్రీ యాచార్యులుగారికి తగు ప్రోత్సాహమొసంగి గౌరవింప వలసిన బాధ్యత విద్యాభిమానులగు ఆంధ్రదేశీయులెల్లరి యందునుగలదని నా యభిప్రాయము.

ఇట్లు,

బుధజన విధేయుడు,

(సం) పారుపల్లి రామకృష్ణయ్య పంతులు.

శ్రీః

॥ ప్రశస్తిపత్రికా ॥

అయి మహాశయాః ప్రాయోవిదితమేవ తత్రభవతాం భవతాం సహృదయానాం తత్రభవన్తః స్సఙ్గీత కలాపారదృశ్వానః శ్రీమతో భగవతో వేఙ్కటగిరినాథస్య "విజయీభవ" ఇతి స్వాప్నికానుగ్రహభాజనీభూతాః శ్రీమన్తః తిరుమలై నల్యాన్ చక్రవర్తి వంశ్యాః సుగృహీత నామధేయాః వేఙ్కట నారాయణాచార్యాః సఙ్గీత కలావిలాసరసికానాం విదుషాం విద్యార్థినాంచ తస్యామేవ కలాయామభినవాం రీతి ముపలభ్య లలితతమపదసందర్భగర్భితాం "జాతిభేద సప్త తాళ సహిత శతరాగ రత్నమాలికా" నామ్నీం కృతిం వ్యరీ రచన్ ఇతి

అత్రత్యాశ్చ బహవో విషయా నిర్మత్సరాణామస్మదానంద సందోహం కందలయన్తీత్యత్ర గ్రంథ పరిశీలనేనైవ సర్వం వ్యక్తీభవిష్యతీతి న కాచిదప్యతిశయోక్తిః. ఇమేచ వాగ్గేయకారేషు బహుమతిపదమధిరూఢా ఇతోప్యతిశయితాం అనితర సాధారణీం కీర్తిమవలంబమానాః దేశస్యైవైకతత్పరా ఏవం రూపేణాన్యానపి నిబన్ధాన్ విరచయన్తః సహృదయహృదయానందసంధాయినః శ్రీ శ్రీనివాస కరుణాపాఙ్గతరఙ్గిత విభవాః సపుత్ర పౌత్రబాన్ధవాః దీర్ఘాయుషో జీయాసురితి భగవతి నిరన్తరం సాంజలిబన్ధ మాశాస్మహే. ఇతి సర్వం.

శ్రీః భద్రం శ్రీః

మైసూర్,
11-12-41.

(సం.) సంగీతశాస్త్ర రత్న
తి. వాసుదేవాచార్య,
ప్యాలెస్ విద్వాన్.

మేళకర్తల వరుసక్రమమున జనక జన్య రాగముల కీర్తనల పట్టిక

నెం.	కీర్తనారంభములు	రాగములు	తాళములు	తాళములకు ప్రతినామములు	పుట	కీర్తనలు వ్రాసినక్రమము
1	శ్రీమణిలోలా	శ్రీమణి	శం తాళము	తి-త్రిపుట	134	59
2	నిన్ను వినచి	వనస్పతి	దుష్కర	ఖం-త్రిపుట	59	33
3	నే పిలచిన	తోడి	లీల	మి-త్రిపుట	56	28
4	సామగాన (చి)	శుద్ధ తోడి	మిశ్రచాపు	మిశ్రచాపు	175	3
5	వేగబ్రోవరా	ధన్యాసి	ఆది	చ-త్రిపుట	95	14
6	బ్రోవ సమయమురా	అసావేరి	పత్తి	చ-రూపక	153	69
7	నాపై నీ కెపుడు	పున్నాగ వరాళి	ఆది	చ-త్రిపుట	97	96
8	ఇలలోన	శుద్ధ సీమంతిని	చక్ర	తి-రూపక	31	25
9	శ్రీ వేంకటేశం	భూపాల	ఆది	చ-త్రిపుట	98	92
10	ఏలరా	ధేనుక	రత	ఖం-ఏక	81	52
11	సరసిజలోచన	వకుళాభరణము	ఆది	చ-త్రిపుట	89	20
12	లేవా శ్రీశ	మాయామాళవగౌళ	,,	,,	99	8
13	నీ పదపంకజములే	మలహరి	,,	,,	101	84
14	నీ దయ	సావేరి	,,	,,	102	5
15	దినకరకోటిప్రకాశ	గౌళ	పత్తి	చ-రూపక	150	82
16	శ్రీరమణ	జగన్మోహిని	శం	తి-త్రిపుట	136	61
17	కరుణాసాగర	నాదనామక్రియ	ఆది	చ-త్రిపుట	103	16
18	శ్రీధరా	గౌరి	,,	,,	105	91
19	నీ పలుకులు	సింధురామక్రియ	పత్తి	చ-రూపక	29	22
20	శేషగిరి నివాసా	ఫరజు	ఆది	చ-త్రిపుట	106	72
21	నన్ను బ్రోవరా	చక్రవాకము	,,	,,	108	21
22	దయజూప రారా	మలయమారుతము	మిశ్రచాపు	మిశ్రచాపు	191	98
23	నీ కృప లేకున్న	సూర్యకాంతము	,,	,,	176	23
24	నీ పాదపంకజము	లలిత	,,	,,	185	75
25	నీ సమాన దైవమెందు	సౌరాష్ట్రి	ఆది	చ-త్రిపుట	193	100
26	నగధర	భైరవి	కుల	మి-రూపక	34	30
27	నే జేసిన (చి)	ఆనందభైరవి	ఉదీర్ణ	మి-మత్య	22	39

N. B.—(చి) ఈ గురుతు గలది చిట్ట స్వరముగల కీర్తనలుగా నెంచవలెను.

నెం.	కీర్తనారంభములు	రాగములు	తాళములు	తాళములకు ప్రతినామములు	పుట	కీర్తనలు వ్రాసినక్రమము
28	[illegible]	[illegible]	[illegible]	[illegible]	47	36
29	నా మనవిని	[illegible]	[illegible]	తి-త్రిపుట	183	64
30	ఏ [illegible]	[illegible]	[illegible]	[illegible]	166	90
31	[illegible] (శ్రీ)	[illegible]	,,	,,	141	2
32	[illegible]	[illegible]	,,	,,	167	93
33	[illegible]	[illegible]	మిశ్రచాపు	మిశ్రచాపు	189	94
34	[illegible]	[illegible]	[illegible]	సం-అట	73	51
35	[illegible] చేసితే	[illegible]	[illegible]	సం-మఠ్య	26	38
36	[illegible]	[illegible]	పత్తి	చ-రూపక	169	44
37	[illegible]	[illegible]	ఆది	చ-త్రిపుట	91	58
38	[illegible] (శ్రీ)	శ్రీ	[illegible]	సం-త్రిపుట	62	29
39	నీవే [illegible]	శ్రీరంజని	శ్రీకర	చ-ధ్రువ	4	40
40	[illegible]	[illegible]	[illegible]	మి-జంపె	45	37
41	[illegible]	[illegible]	[illegible]	తి-త్రిపుట	188	26
42	[illegible] (శ్రీ)	[illegible]	,,	,,	161	10
43	[illegible]	పుష్పలతిక	ఖండచాపు	ఖండచాపు	173	74
44	కామకోటిసుందర	నాయకి	పత్తి	చ-రూపక	157	77
45	[illegible]	[illegible]	[illegible]	[illegible]	66	55
46	[illegible]	[illegible]	ఆది	చ-త్రిపుట	109	68
47	[illegible]	[illegible]	,,	,,	111	78
48	నీ మహిమ తెలియ	ఆభోగి	ఉదయ	ఖం-మఠ్య	24	45
49	[illegible] నీవే	[illegible]	ఆది	చ-త్రిపుట	112	83
50	[illegible]	దేవమనోహరి	,,	,,	114	95
51	[illegible]	జయమనోహరి	పూర్ణ	మి-ధ్రువ	8	42
52	[illegible]మేల	గౌరీమనోహరి	కదంబ	తి-జంపె	43	66
53	నతజనపాల	చాయకేశి	రాజ	ఖం-రూపక	36	32
54	నా [illegible]	హరికాంభోజి	లేఖ	చ-అట	64	49
55	ముందు నిలచి	కాంభోజి	భువన	సం-ధ్రువ	14	41
56	పతితపావన	[illegible] కాంభోజి	ఆది	చ-త్రిపుట	51	62
57	కన్నవారెవరా	కేదారగౌళ	,,	,,	115	7
58	సారసాక్షా	కుంతలవరాళి	,,	,,	117	63

N. B.—(శ్రీ) ఈ గుర్తుగలవి [illegible] కీర్తనలుగా ఎంచవలెను.

నెం.	కీర్తనారంభములు	రాగములు	తాళములు	తాళములకు ప్రతినామములు	పుట	కీర్తనలు వ్రాసినక్రమము
59	ఇనకులమునతో	కాపినారాయణి	పత్తి	చ-రూపక	160	80
60	పరిపాలించుము	మోహన	ఆది	చ-త్రిపుట	85	6
61	ఏల నీ దయ	బలహంస	,,	,,	118	24
62	సాధించినాకన	జంఝూటి	మాన	చ-ఏక	75	34
63	నాడే నిను వేడితి	శహాన	శృంగ	మి-ఏక	79	53
64	జాగేలచేసేవు	ప్రతాపవరాళి	ఆది	చ-త్రిపుట	119	89
65	ఇకనైనా బ్రోవరా	సావ	పత్తి	చ-రూపక	163	86
66	కరుణించు	నాగస్వరావళి	,,	,,	158	79
67	నా మనవిని	సురటు	ఆది	చ-త్రిపుట	121	97
68	నే తాళలేనురా	నాటకురంజి	పత్తి	చ-రూపక	148	73
69	నీదు నామ	ఖమాస్	,,	,,	146	71
70	పరిపాలయమాం	నవరస కన్నడ	ఆది	చ-త్రిపుట	122	85
71	కామితఫలదాయక	బంగాళ	పత్తి	చ-రూపక	164	87
72	నీటుగ (శ్రీ)	కోకిలధ్వని	,,	,,	161	81
73	శేషాచలపతి	శంకరాభరణము	శం	తి-త్రిపుట	130	12
74	మనవి విని	కురంజి	మిశ్రచాపు	మిశ్రచాపు	182	17
75	విన్నపమును	కేదార	ఆది	చ-త్రిపుట	123	65
76	రారా శ్రీరమణ	బెహాగు	,,	,,	94	99
77	శ్రీలోలా	హంసధ్వని	శం	తి-త్రిపుట	53	27
78	పావనమూర్తి	దేవగాంధారి	ఆది	చ-త్రిపుట	125	67
79	నా తరమా	బిలహరి	పత్తి	చ-రూపక	152	15
80	నిన్నే కోరియున్న	అఠాణ	సుధ	తి-ఏక	77	60
81	నీకన్న బ్రోచేవాని (చి)	ఆభేరి	ఖండచాపు	ఖండచాపు	171	13
82	జ్ఞానముతో (చి)	జేగడ	వేద	సం-జంపె	49	35
83	మోహమైన (చి)	శుద్ధ సావేరి	ఆది	చ-త్రిపుట	126	9
84	శ్రీశేషాచలపతీ	[illegible]	మిశ్రచాపు	మిశ్రచాపు	188	88
85	శ్రీనాథా	నీలాంబరి	పత్తి	చ-రూపక	144	70
86	తామసమేల	నాట	,,	,,	155	76
87	పలుమారు నిన్ను	భవప్రియ	మణి	తి-ధ్రువ	6	48
88	నీ మహిమలు	శుభపంతువరాళి	వసు	సం-ఏక	83	56

N. B.-- (చి) ఈ గురుతుగలది చిట్టస్వరముగల కీర్తనలుగా నెంచవలెను.

నెం.	కీర్తనారంభములు	రాగములు	తాళములు	తాళములకు ప్రతినామములు	పుట	కీర్తనలు వ్రాసినక్రమము
89	[illegible]	కామవర్ధని	ఆది	చ—త్రిపుట	87	19
90	[illegible]	రామప్రియ	సమ	చ-మత్య	17	43
91	నిన్ను [illegible]నమ్మితి	గమనశ్రమ	లోక	మి—అట	68	46
92	[illegible] (చి)	పూర్వకల్యాణి	మిశ్రచాపు	మిశ్రచాపు	180	11
93	నన్ను బ్రోచుటకు	షణ్ముఖప్రియ	ప్రమాణ	ఖం—ధ్రువ	11	47
94	[illegible]	సింహేంద్రమధ్యమము	బిందు	సం—రూపక	39	31
95	పంచమేలరా (చి)	హేమవతి	ఆది	చ—త్రిపుట	128	18
96	నీ పాదభక్తి	ధర్మవతి	సార	తి—మత్య	20	57
97	నగుమోము	లతాంగి	మధుర	చ—జంపె	41	54
98	నీవాడ నన్నేలు	వాచస్పతి	విదళ	ఖం—అట	71	50
99	శ్రీహృదయ నివాసా	కల్యాణి	ఆది	చ—త్రిపుట	1	1
100	నీసాటి	సారంగ	పత్తి	చ—రూపక	142	4

35—సూళాది తాళముల వరుస కీర్తనలు

నెం.	కీర్తనారంభములు	రాగములు	తాళములు	తాళముల ప్రతి నామములు	పుట
1	నీవే కరుణజూప	శ్రీరంజని	శ్రీకర	చ-ధ్రువతాళము	4
2	పలుమారు	భవప్రియ	మణి	తి- ,,	6
3	మనసెఱింగి	జయమనోహరి	పూర్ణ	మి- ,,	8
4	నన్ను బ్రోచుటకు	షణ్ముఖప్రియ	ప్రమాణ	ఖం- ,,	11
5	ముందు నిలచి	కాంభోజి	భువన	సం- ,,	14
6	నీకే తగురా	రామప్రియ	సమ	చ- మఠ్య	17
7	నీ పాదభక్తి	ధర్మవతి	సార	తి- ,,	20
8	నే జేసిన (చి)	ఆనందభైరవి	ఉదీర్ణ	మి- ,,	22
9	నీ మహిమలు	ఆభోగి	ఉదయ	ఖం- ,,	24
10	పలుమారు	ఖరహరప్రియ	రావ	సం- ,,	26
11	నీ పలుకులు	సింధు రామక్రియ	పత్రి	చ-రూపక	29
12	ఇలలోన	శుద్ధ సీమంతిని	చక్ర	తి- ,,	31
13	నగధర	భైరవి	కుల	మి- ,,	34
14	నరజనపాల	చారుకేశి	రాజ	ఖం- ,,	36
15	శరణాగతరత్న	సింహేంద్రమధ్యమము	బిందు	సం- ,,	39
16	నగుమోము	లతాంగి	మదుర	చ-జంపె	41
17	జాలమేల	గౌరీమనోహరి	కదంబ	తి- ,,	43
18	వారణరాజ	దర్బారు	సుర	మి- ,,	45
19	సారసదళ	రీతిగౌళ	చణ	ఖం- ,,	47
20	జ్ఞానముతో (చి)	బేగడ	కర	సం- ,,	49
21	పతితపావన	ఎదుకుల కాంభోజి	ఆది	చ-త్రిపుట	51
22	శ్రీలోలా	హంసధ్వని	శం	తి- ,,	53
23	నే బిలచిన	తోడి	లీల	మి- ,,	56
24	నిన్ను విడచి	వనస్పతి	దుష్కర	ఖం- ,,	59
25	శ్రీహరీ (చి)	శ్రీ	భోగ	సం- ,,	62
26	నా పరితాపము	హరికాంభోజి	లేఖ	చ- అట	64
27	భారమా	బృందావన సారంగ	గుప్త	తి- ,,	66
28	నిన్ను నెరనమ్మితి	గమనశ్రమ	లోక	మి- ,,	68
29	నీవాడ నన్నేలు	వాచస్పతి	విదళ	ఖం- ,,	71
30	ఏల దయరాదు	కీరవాణి	ధీర	సం- ,,	73
31	సాధుజనావన	జంఝూటి	మాన	చ- ఏక	75
32	నిన్నే కోరి	అఠాణ	సుధ	తి- ,,	77
33	నాడే వేడితి	శహాన	రాగ	మి- ,,	79
34	ఏలరా	ధేనుక	రత	ఖం- ,,	81
35	నీ మహిమలు	శుభపంతువరాళి	వసు	సం- ,,	83

N. B.—పై వరుసక్రమమున 4-వ పుటనుండి 84-వ పుటవరకు 35 సూళాదితాళములలో

కీర్తనలున్ను ప్రారంభమున వ్రాసిన కీర్తనయైనందున కల్యాణిరాగములో ఆదితాళ కీర్తన యొకటి 1-వ పుటయందు నున్నది. 85-వ పుటనుండి 129-వ పుటవరకు 29 ఆదితాళకీర్తనలున్ను
130-వ పుటనుండి 140-వ పుటవరకు 6 తి. త్రిపుటతాళ కీర్తనలున్ను
141-వ పుటనుండి 170-వ పుటవరకు 18 చ. రూపకతాళ కీర్తనలున్ను
171-వ పుటనుండి 175-వ పుటవరకు 2 ఖండ చాపుతాళ కీర్తనలున్ను
176-వ పుటనుండి 192-వ పుటవరకు 8 మిశ్రచాపుతాళ కీర్తనలున్ను
193-వ పుటయందు అంతమున మంగళముగా వ్రాయబడిన సౌరాష్ట్రరాగములో ఒక ఆదితాళ కీర్తనమున్ను మొత్తము 100 కీర్తన లిందు గలవు.

స్వేచ్ఛా గురుతుల వివరములు

గురుతులు	వివరములు
ప	పల్లవి
అ	అనుపల్లవి
చ	చరణము
అ / *	అనుపల్లవి స్వరసహితమాదిరి
చి	చిట్టస్వరము
చ	చతురశ్రజాతి
తి	తిశ్రజాతి
మి	మిశ్రజాతి
ఖం	ఖండజాతి
సం	సంకీర్ణజాతి
*	తాళావర్తములో గీతముయొక్క అధికారమును జూపునది
,	ఒక అక్షరకాలమును జూపునది
;	రెండు అక్షరకాలమును జూపునది
——	మధ్యమకాలమును దెలుపునది
═══	తృతీయకాలమును దెలుపునది
|	ఈ గురుతుమాదిరి నిలువునవుండునది క్రియాంతమును జూపునది
||	ఈ గురుతునాదిరి నిలువునవుండునది లఘువు అంతమును, అనుద్రుతాంతమును, ద్రుతాంతములను జూపునది
—	జాతుల విభాగమును జూపునది
,,	పైప్రకారము స్వర సాహిత్యమును జూపునది
.	సాహిత్యమందు అ-ఇ-ఉ-ం మొదలగు అచ్చులను దెలుపునది
సా (చుక్క పైన)	స్వరముపైన చుక్కయున్నయెడల తారస్థాయి
ని (చుక్క క్రింద)	స్వరముక్రింద చుక్కయున్నయెడల మందరస్థాయి

లఘువునందలి గురుతుల దెలుపునవి

గురుతులు	వివరములు	గురుతులు	వివరములు
1 .	ఘాత	7	కనిష్ఠిక యను వ్రేలు
2	కనిష్ఠిక యను వ్రేలు	8	అనామిక యను వ్రేలు
3	అనామిక యను వ్రేలు	9	మధ్యమ మను వ్రేలు
4 .	మధ్యమను వ్రేలు	◡	అనుద్రుతము
5	తర్జని యను వ్రేలు	O	ద్రుతము
6 .	అంగుష్ఠమను వ్రేలు	1	లఘువు

———

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	కాలం	తప్పు	ఒప్పు
2	2	6	తజనపో . .	తజనపా .
3	13	1	దని*రిసా	ద ని * రి సి
4	1	5	; , ని సా సా	; , ని సి సా
4	10	6	ణా . . పాం పాం .	ణా . . మాంపా .
8	18		ఆసమాన	అసమాన
11	22		ఆనుదాయెనురా	అనుదాయెనురా
23	13		అ 1 (underlined)	అ 1 (underlined) *
46	20	2	ర . న	ర . స
88	14		(చ 1) దగ్గరనుండి నెంబరు వరుస ఒక్కొక్క వరుస క్రిందికి దిగవలెను.	
89	9		సులభం సేవ్యా	సులభసంసేవ్యా
117	6		కుంతవలరాళి	కుంతలవరాళి
164	21		బంగాళాగము	బంగళారాగము
186	10	4	మ . . ల	మ . . . ల . . .
190	5	1	చోళ -వుత్ర	చోళ—పుత్ర

శ్రీ

శ్రీ ని వా సా య న మః

శ్రియః కాంతాయ కల్యాణ నిధయే నిధయేర్థినాం
శ్రీ వేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళం !

కల్యాణిరాగలక్షణము.. సంపూర్ణరాగము 65 వ మేళకర్తయైన మేచకల్యాణిరాగము దీనిని వ్యావహారికములో కల్యాణి రాగమని పాడుక. 11 వ చక్రములో 5 వ రాగము. సర్వ స్వర గమక వరిక రక్తిరాగము గాంధార ఋషభములు మిగుల రంజకమైన జీవస్వరములు గద-గని-దగ-దరి-నిగ మొదలగు వరిక ప్రయోగములవల్లను-నిగరినిద-నిరిగరిని-నిరినిద-దరినిదగ మొదలగు ప్రయోగములలో ప్రతి మధ్యమము లేకయే ఈ రాగమును స్ఫురింపజేయ వచ్చును. ఎల్లప్పుడు గానము సేయతగినది.

చ అం ప్ర చ కా	కా చ ప్ర అం చ
ఆ- స రి గ మ ప ద ని స	అ- స ని ద ప మ గ రి స

(1) కల్యాణిరాగము - ఆదితాళము - చ- త్రిపుటతాళము.

ప— శ్రీ హృదయ నివాసా శ్రితజన పోషక —శ్రీ—
అ— మోహనరూపా ముకుంద మధుసూదన
మహాయోగివందిత మకుటకుండల ధర —శ్రీ
చ— కౌస్తుభభూషా లంకృత బహుతర
వేషాకోమలారవింద పత్రనయన
పోషిత కుంజర భూషిత పీతాంబర
శేషశైలవాస నారాయణా మాం పాహి —శ్రీ

N. B:— (తి) (ఖం) (మి) (సం) ఈ గుర్తులు అజాతి ముక్తాయిలు పల్లవి సంగతులలో వచ్చును.

స్వర సాహిత్యము

	1	2	3	4	○	○
స	; * సా	; స ని	ని స ని స	మ. గ మా	పా ; ; , మ	స ం పా ని స ప
1	: * శ్రీ	; హ్రా .	ద . య .	. ని వా	సా ; ; , శ్రీ	త జ న పో . .
2	దని * సా	”	దప మ ప దప	పమ గమా	”	”
	షక * శ్రీ	”	ద . య . . .	. . ని వా	”	”
3	”	; ద ని స రి	సనిదప నిదదప	”	”	”
	”	; హ్రా ...	ద. . . య. . .	”	”	”
4	”	సరిగరి–నిసరిస	ద నిసరి–సనిదప	”	”	”
	”	హ్రా...ద...	య	”	”	”
5	”	రిసస నినిద–సని	నిదదప– ని దదప	”	”	”
	”	హ్రా. . . . . ద .	. . . . య . . .	”	”	”
6	”	”	”	”	గ మపదపమ–గమపదనిస–దనిసరి	గరిసని–దనిస--సనిద–పదని–నిదప
	”	”	”	”	సా . . . . శ్రీ . . .	త . . . జ . . న . . పో. .–ష. .
						(తి)
7	మపదని * సా	”	”	”	”	గరిసని–దనిసనిదపమ – గమప–మప
	క . . . * శ్రీ	”	”	”	”	త. . . జ . న. . . . –పో . .–ష.
						(ఖం)
8	ద–పదని * సా	”	”	”	”	రిగరిస–రిసనిదప–స ని ద పమ –గ
	. క . . . * శ్రీ	”	”	”	”	త. . . జ. న . . పో . ష . . క
					(మి)	
9	మపదని * సా	”	”	”	, దనిస – రి	సానిదపమ– సనీ ద పమగ–రిగా
	. . . . * శ్రీ	”	”	”	” శ్రీ . . త	. జ . . . న . పో . . . ష .

10	మపదని * సా	,,	,,	,,	(సం) గమపదపమ.గమప–గ రీసనిదప	మగ–రిసాని దపమగరి–సనీద ప
	క . . . * శ్రీ	,,	,,	,,	సా. . . . . శ్రీ. . త. .	. . జనపో . . . . . ష . . క
	మపదని * {					
	. . . . * {	శ్రీహృదయ	నివాసా			
అ	; * సా	ని స రీ	రీ ;	; రి స సా	; , ని సా సా	; స రి స ని ద ప
1	; * మో	, హ న	రూ ;	; పా . .	; ,ము కుం ద	; మ . ధు . సూ .
2	దని * సా	, రి రీ	,,	,,	,,	; , రి సా స ప
	దన * మో	, హ న		,,		; , మ ధు సూ .
3	,,	,,	స రి గా	గా గా	; , రి సా సా	,,
	,,	,,	రూ . .	. పా	; , ముకుం ద	
4	దని * సరి	గ గ గా	సా రీ స రి గా	,,	; , గ గ మ ప మ గా	రి రి స ని – స ని ద – ప
	దన * మో.	, హ న	రూ	,,	; ,ముకుం . . . ద	. మ ధు . సూ . . ద
	దని * రిసా	, సా ని	ని ద ద ప	మపదని	స రి స నీ ద పా	ప మ గా గా మ ప
	దన * మహా	, యో గి	వ ం . .	ది . త .	. . మ క ట కం	పే , . ల ధ .
	దని * {					
	. ర * {	శ్రీహృదయ	నివాస			
చ	; * పా	, ప పా	పా ;	పా ;	, ప ద నీ ద ద ప పా	ప ద ప మ ప మ గ రి
1	; * కా	, స్తు భ	భూ ;	షా ;	, అ లం . కృ త . .	బ . హు , త . ర .
2	గమ * పా	,,	ప దనిసనిద–పద	ప మ పా ;	,,	,, గా గా
	. . * కా	,,	భూ	షా . . ;	,,	,, త ర
1	గ రి * గద	పా ప ద ప మ	గా గా	రీ సా	; రి గ మ ప పా	పా ప ద ప మ ప మ { కాం
	. . * వే .	ష కో . . .	. మ	లా ర	; విం . . ద న	శ్రీ న . య . న .
2	,,	,,	,,	,,	,,	పా పా పా సా
	,,	,,	,,	,,	,,	శ్రీ న య న

	1	2	3	4	O	O
అ1						
*	; * సా	ని స రి	రి :	రి రి స సా	: , ని సా సా	: స రి స [illegible]
	: * పా	. షి త	రం :	[illegible] . .	, , భూ షి త	; [illegible] . [illegible] . [illegible] .
2	దని * సా	,,	,,	,,	,,	; , రి సా స [illegible]
	. ర * పా	,,	,,	,,	,,	; , [illegible] .
3	,,	,,	స రి గా	గా గా	: , రీ స సా	,,
	,,	,,	రం . .	[illegible] ర	: , భూ షి ర	,,
4	దని * స రి	ని ని గా	సా రీ స రి గా	,,	: , ని ని మ ప మ గా	రి – రి స ని – స ని [illegible]
	. ర * పా ,	. షి త	రం	,,	; భూ షి . . . [illegible]	. [illegible] . . [illegible] . .
	దని * రీ	సా స ని	ని ద ప ద	మ ప ద ని	స రి సా రి ని ద ప	[illegible]
	. ర * పే	[illegible] .	. . ల .	[illegible] . . .	[illegible] . [illegible] . [illegible] . [illegible]	[illegible] . . [illegible] .
	దని * {	(శ్రీ) [illegible]	నిగాంసా			
	.పం * }					

స్వ ర సా హి త్య ము

	(1) లఘువు				ద్రుతము	(2) లఘువు				(3) లఘువు			
	1	2	3	4	O	1	2	3	4	1	2	3	4
పే	మా ;	మా మ గ	రీ సా	మా ;	గ రి గా ; మా	గా నీ	దా మా	గా రీ	సా నీ	సా ;	సా రీ	గా మా	మ గ రి స
1	నీ ;	వే క .	రు ణ	జా ;	స . కు : స్త	ఎ న	మ గా	. చె	ద రు	రా ;	(శ్రీ) .	. .	శ . . .
2	,,	మ గ రి గ	మా మా	మా దా	మ గ రి గ మా మా	,,	,,	,,	,,	,,	స ని ద ని	స రి గ మ	,,
	,,	వే . క .	రు ణ	జా .	స . కు . . స్త	,,	,,	,,	,,	,,	(శ్రీ) . . .	. . . .	,,
3	,,	మ గ గ మ	నీ దా	దా మా	,,	,,	దా దా	మా గా	రీ నీ	,,	స రి గ మ	ద ని ద మ	,,
	,,	వే . క .	రు ణ	జా .	,,	,,	రు గా	. చె	ద రు	,,	(శ్రీ) . . .	. . . .	,,
4	,,	మ ద ద ని	సాం సాం	సం ని ని ద	,,	,,	,,	,,	,,	స రి గ మ	ద ని సం ని	,,	,,
	,,	వే . క .	రు ణ	జా . . .	,,	,,	,,	,,	,,	రా . . .	(శ్రీ) . . .	,,	,,
5	,,	,,	సం రిం సం ని	,,	,,	,,	,,	,,	గ రి స ని	,,	,,	,,	,,
	,,	,,	రు . ణ .	,,	,,	,,	,,	,,	ద . రు .	,,	,,	,,	,,
6	,,	మ గ రి గ	మా మా	ద ని దా	,,	,,	,,	,,	రీ నీ	సా ;	సా స ని	ద ని సా	; ; } నీవే
	,,	వే . క .	రు ణ	జా . .	,,	,,	,,	,,	ద రు	రా ;	. . .	. . .	; ;
అ	నీ ;	దా దా	నీ దా	మ గ గా	గా రీ రి గ మా	మా మ ద	నీ దా	దా నీ	సాం నీ	సాం ;	; ;	; ;	; ;
1	నీ ;	వే గ	తి య	ను . .	. చు రే . .	యు బ .	గ లు	నీ .	. .	కై ;	; ;	; ;	; ;
2	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	ద ని సాం	సం ని ద మ
	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	. . .	. . . .
3	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	ద ని సాం	,,	,,
	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	. . .	,,	,,
4	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	రిం గం మం గం	గం రిం రిం సం	,,
	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	. . . .	. . . .	,,
5	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	ద ని సం రిం	,,	,,	,,
	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	కై . . .	,,	,,	,,

	(1) లఘువు				ద్రుతము	(2) లఘువు				(3) లఘువు			
	1	2	3	4	O	1	2	3	4	1	2	3	4
6	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	సా :	సా ని [illegible]	[illegible]	[illegible] {
	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	[illegible] :	[illegible] .	[illegible] . [illegible]	[illegible] {
చ	రి గ మా	మ గ రి గ	మా ;	పా గా	రీ సా సనిధా	ని.ధనిస	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	[illegible] . .	[illegible] . [illegible] .	[illegible] :	[illegible]	[illegible] . .	[illegible] . . .	[illegible] . .	[illegible] . . .	[illegible] . .	[illegible] . .	[illegible] . . .	[illegible] . . .	. . [illegible]
2	,,	,,	మ గ మా	గ మ మ గ	మ గ గ రి స నిధా	,,	,,	,,	,,	,,	,,	,,	,,
	,,	,,	[illegible] . .	[illegible] . [illegible] .	[illegible] . [illegible] . [illegible] . .	,,	,,	,,	,,	,,	,,	,,	,,
అ 1	నీ ;	దా దా	నీ దా	మ గ గా	గా రీ రి గ మా	మా మగ	[illegible]	[illegible]	సా నీ	సా :	; ;	; ;	; ;
*	నా ;	హై క	[illegible]	[illegible] . .	. [illegible] వే . .	[illegible] .	. [illegible]	[illegible] .	. .	. .	; ;	; ;	; ;
6	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	సా ని [illegible]	[illegible]	మగరిగ {
	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	,,	[illegible] . .	[illegible] . [illegible]	[illegible] {

N. B:— అను పల్లవిలో మాదిరి సంగతులు ఇచ్చట పాడవలెను.

స్వర సాహిత్యము

	(1) లఘువు			దృతము	(2) లఘువు			(2) లఘువు		
	1	2	3	○	1	2	3	1	2	3
ప	; ;	; * పద	ప మ గా	; రీ సా ;	; సా	సో స రి	గా రీ	గ మ పా	పా స ద	నీ ద ప
1	; ;	; * ప .	లు . మా	; రు ని ;	; న్ను	. పా .	. డి	వే . .	డు కో .	. న్నా .
2	ప మ గ రి	గ మ * ప ద	పమ గమపమ	గా రీ సా ;	,,	,,	,,	,,	,,	ని సే ని ద
	డ . . .	రా . * ప .	లు.మా. . .	. రు ని ;	,,	,,	,,	,,	,,	. . న్నా .
3	,,	,,	,,	,, స రి గా	రి స–స ని	సా స రి	,,	,,	,,	,,
	,,	,,	,,	,, ని . .	. . న్ను .	. పా .	,,	,,	,,	,,
4	,,	,,	,,	,, స రి గ రి	స రి గ మ	ప ద ప ద	ని సే రి సే	సే ని దా	ప మ ప ద	ని సే ని ద
	,,	,,	,,	,, ని . . .	. . న్ను .	. . పా .	. . డి .	వే . .	డు . కో .	. . న్నా .
	ప మ గ రి	గ మ * {	పలుమారు							
	డ . . .	రా . *								
అ	; ;	; * ప ద	నీ ప ని	సా నీ సా ;	; ద ని	సా స ని	దా పా	ప ద ని స	రి స స ని	ద ప ద ని
1	; ;	; * ఇ .	ల లో .	. న నీ ;	; సా .	. టి .	లై .	వ . . .	. . ము .	. . లే .
2	సనిద–ద	ప మ * ప ద	,,	స రి స ని సా ;	; ప ద	ని స రి స	స ని ద ప	,,	,,	,,
	. . . డ	. ని * ఇ .	,,	. . న . నీ ;	; సా .	. . టి .	లై . . .	,,	,,	,,
3	,,	ప మ * ప ద	నీ స రి	గా రీ సా , స	; స ని	నిద ద ప	మ ప ద ని	సా , స	రి స–ని స	ని–ద ని ద
	,,	. ని * క .	ల వ .	. రం చి . న	; నా .	. . పై .	క . . .	వ , ట	. . జా .	. ప . .
	పదప–మ	ప మ * {	పలుమారు							
	వే . . మి	. . * }								
చ	; ;	; * పద	పా పా	; ప మ గా రి స	; స రి	గ మ పా	; పా	పా ;	; ;	; ;
1	; ;	; * కలి	మి తే	; ము . ల ను ,	; కా .	ర . ను	; డ	పై ;	; ;	; ;
2	ప మ గ రి	గమ*పద	,,	,,	,,	,,	,,	పా , ప	; ప ద	ని–ద పా
	. . . .	. .*కలి	,,	,,	,,	,,	,,	పై , .	; కా .	. మి త

	(1) లఘువు			ద్రుతము	(2) లఘువు			(3) లఘువు		
	1	2	3	○	1	2	3	1	2	3
	ప మ గా	రీ సా	; స ని	; స రీ స రి గ మ	సా ;	స ద స మ	స ద స మ	సా ;	; ;	; ;
	ఘ . ల	ము ల	; నా .	; స గు క . దు .	జా ;	ని . . .	ధ . . .	[illegible] ;	; ;	; ;
అ1	; ;	; * పద	నీ ద ని	సా నీ సా , స	; ద ని	సా సీ స	దా సా	[illegible]	[illegible]	[illegible]
*	; ;	; * ని .	ల ల .	. ర [illegible] , గు	; [illegible] .	. [illegible] .	ల .	[illegible]	[illegible]	[illegible]
2	సీ ని ద–ద	పమ * పద	,,	సీ రి సీ ని సా , సీ	; ద ద	స సీ రి సీ	సీ ని ద ద	,,	,,	,,
	. . . [illegible]	. . * ని .	,,	. . [illegible] . [illegible] , [illegible]	; [illegible] .	. . [illegible] .	ల . . .	,,	,,	,,
	,,	పమ * పద	స సీ రి	గా రీ సా , సీ	; సీ ని	[illegible]	[illegible]	సా . – సీ రి సీ–ని సీ	[illegible]	[illegible]
	,,	. . * [illegible] .	. ల .	. [illegible] [illegible] , [illegible]	; [illegible] .	. . [illegible] .	[illegible] . . .	[illegible] , – (శ్రీ) . . [illegible] .	. [illegible] . .	
	స ద ప–మ	పమ *								
	య . . ణ	. . *	పంచమాగు							

జయమనోహరిరాగలక్షణము-22 మేళక ర్తయైన ఖరహరప్రియరాగజన్యము ఔడవషాడవరాగము-పంచమ వర్జ్యము ఆరోహణమందు నిషాదవక్రము ఎల్ల ప్పుడు పాడతగినది.

చ సా శు చ — శై చ శు సా చ

ఆ - స రి గ మ ద స — అ- స ని ద మ గ రి స

(4) జయమనోహరిరాగము—పూర్ణతాళము—మి—ధ్రువతాళము

ప– మనసెఱింగి [illegible] -- [illegible] నయన – [illegible] – శ్రీ వేంకటేశ (నా)

అ– మనసార వేడితిరా – రమారమణ – నీ పాదారవిందముల – నెరనమ్మియున్న – (నా)

చ– అగణిత సురగణపూజిత – అసమాన [illegible] – అకలంక [illegible]

నగధరనాగశయన– నన్నేలుకోరా– నారాయణ– కరుణించి నా [illegible] (నామన)

స్వర సాహిత్యము

N. B:— 1/ల - 11/ల - 111/ల లఘువుల గుర్తులు

	1	2	3	4	5	6	7	○
(1) ప 1	; ;	* నీ నీ	దా మా	గా రీ	రి గ మా	గ రి గ రి	స ని దా	సా ; ; ;
ల	; ;	* మ న	సె తిం	. గి	బ్రో . .	వ . రా .	. . .	దా ; ; ;
11	; ;	రి గ రీ	గా గా	మా మా	దా నీ	దా దా	సా సా	
ల	; ;	మా . .	ర్తాం .	. డ	చం .	ద్ర న	య న	
111	రీ ;	రి గ గ రి	సా నీ	; దా	మ ద న స	స ని ని స	ని ద మ గ	
ల	మ ;	హా . . .	సు భా	; వ	శ్రీ . . .	వేం . క .	టే . శ .	
(2) 1	రి గ మ ద	* స ని ని స	ద మ గా	; రీ	రి గ గ మ	మ గ గ రి	రి స ని ధ	సా ; ; ;
ల	నా . . .	* మ . న .	సె . తిం	; గి	బ్రో . . .	వ . రా .	. . . .	దా ; ; ;
11	; ;	రి గ మా	రి గ మా	మా మా	ద స ని ద	మా దా	సా సా	
ల	; ;	మా . .	ర్తాం . .	. డ	చం . . .	ద్రి న	య న	
111	రీ ;	గ మ గ రి	సా స ని	నీ దా	మ ద న స	స ని ని స	ని ద మ గ	
ల	మ ;	హా . . .	సు భా .	. వ	శ్రీ . . .	వేం . క .	టే . శ .	
(3) 1	రి గ మ ద	* స ని ని ద	ద మ గా	; రీ	గ మ ద స	ని ద మ గ	రి స ని ధ	సా ; ; ;
ల	నా . . .	* మ . న .	సె . తిం	; గి	బ్రో . . .	వ . రా .	. . . .	దా ; ; ;
11	; ;	ని స రి గ	మా ద మ .	దా సా	రి గ గ రి	రి స స ని	సా సా	
ల	; ;	మా . . .	. ర్తాం .	. డ	చం . . .	ద్ర . న .	య న	
111	రీ ;	గ మ గ రి	సా స ని	నీ దా	మ ద ద స	స ని ని ద	ని ద మ గ	
ల	మ ;	హా . సు .	సు భా .	. వ	శ్రీ . . .	వేం . క .	టే . శ .	
	రి గ మ ద	*						
	నా . . .	* { మన	సెతింగి					

N. B:— 1/ల — 11/ల — 111/ల లఘువులు సూచ్యం

	1	2	3	4	5	6	7	
(1) అ 1	; ;	* నీ దా	సా ;	రీ రీ	గ మ గ రి	సా రి స	స ని దా	సా ; ; ;
ల	; ;	* మన	సా ;	. ర	[illegible] . . .	[illegible] .	. . .	[illegible] ; ; ;
11	; ;	సా నీ	దా దా	సా సా	రీ ;	రి గ మా	గా రీ	
ల	; ;	స మా	. ర	మ [illegible]	నీ ;	నా . .	[illegible]	
111	రీ ;	; గా	రీ సా	స ని దా	మ ద సా	స ని దా	ని దమగ	
ల	విం ;	; ద	ము ల	నె . ర	న . .	మ్ము . .	యు . న్న .	
(2) 1	రి గ మ ద	* నీ దా	సా ;	రీ రీ	గ మ గ రి	సా రి స	స ని దా	సా ; ; ;
ల	నా . . .	* మన	సా ;	. ర	వే . . .	[illegible] .	. . .	నా ; ; ;
11	; ;	స ని ని ద	మ గ రి గ	మ ద సా	రి గ మా	రి గ మా	గా రీ	
ల	; ;	ర . మా .	. . ర .	మ . [illegible]	. నీ . .	పా . .	[illegible]	
111	రీ ;	; గా	రీ సా	స ని దా	మ ద ద స	స ని ని ద	ని దమగ	
ల	విం ;	; ద	ము ల	నె . ర	న . . .	మ్ము . . .	యు . న్న .	
	రి గ మ ద	*						
	నా . . .	* మన	సెఱింగి					
(1) చ 1	; ;	* గా మా	మా దా	నీ దా	దా మా	మ గ గా	గా రీ	సా ; స ని సా
ల	; ;	* అ గ	ణి త	సు ర	గ [illegible]	[illegible] . .	. [illegible]	త ; అ . స
11	రి గ మా	మా మా	మ గ మా	దా–దమ	దా సా	స ని ని ద	ద మ మ గ	
ల	మా . .	. న	మే . .	ద ప్రు .	. త్ర	గ . . .	రీ . . .	
111	గ రి రి స	స రి గ మ	గా ;	గా రీ	గ మ గ రి	స ని ని . ధ	సా ;	
ల	శ . . .	అ . క .	లం ;	. క	గు . ణ.	సాం . . .	[illegible] ;	
అ 1	; ;	* నీ దా	సా ;	రీ రీ	గ మ గ రి	సా రి స	స ని దా	సా ; ; ;
* ల	; ;	* న గ	ధ ;	. ర	నా . . .	గ శ .	, , యా	నా ; ; ;

	11	; ;	సా నీ	దా దా	సా సా	రీ ;	రి గ మా	గా రీ	
	ల	; ;	న న్నే	. లు	కో ర	నా ;	రా . .	య జా	
	111	రీ ;	; గా	రీ సా	స ని దా	మ ద సా	స ని దా	ని ద మ గ	
	ల	క ;	, రు	ణిం చి	నా . .	చెం . . .	త . .	జే . . రి	
(2)	1	రి గ మ ద	* నీ దా	సా ;	రీ రీ	గ మ గ రి	సా రి స	స ని దా	సా ; ; ;
	ల	. . . .	* న గ	ధ ;	. ర	నా . . .	గ . శ	. . య	న ; ; ;
	11	, ;	స ని ని ద	మ గ రి గ	మ ద సా	రి గ మా	రి గ మా	గా రీ	
	ల	; ;	న . న్నే .	. . . లు	కో . ర	నా . .	రా . .	య జా	
	111	రీ ;	; గా	రీ సా	స ని దా	మ ప ద స	స ని ని ద	ని ద మ గ	
	ల	క ;	; రు	ణిం చి	నా . .	చెం . . .	త . . .	జే . రి .	
		రి గ మ ద	*						
		నా . . .	*	మనసెఱింగి					

షణ్ముఖప్రియరాగలక్షణము- సంపూర్ణరాగము-56 మేళకర్తరాగము. 10 చక్రములో 2 వ రాగము. సర్వ స్వర గమక వరిక రక్తిరాగము. ఈరాగమందలి ధైవతము కొంచెము తీవ్రముగాను, మధ్యమ సంబంధముగాను పలికింపవలెను. ఎల్లప్పుడు పాడతగినది.

చ సా ప్ర శు కై కై శు ప్ర సా చ
ఆ—స రి గ మ ప ద ని స—అ—స ని ద ప మ గ రి స

(5) షణ్ముఖప్రియరాగము - ప్రమాణతాళము -ఖం- ధ్రువతాళము.

ప- నన్నుబ్రోచుటకు నీకన్న దైవమెందు లేదురా—నిన్నుగాక యన్యులవేడిన నేమిఫలముగల్గురా శ్రీశ (నన్ను)
